క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 7న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ సాంబరెడ్డి తెలిపారు. కేఎల్ఎన్ రెడ్డి కాలనీ, సర్క్యూట్ హౌస్ రోడ్డు, చోటీ మసీదు, వినాయక నగర్ ప్రాంతంలో సాయంత్రం 4గంటల నుంచి 6గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మెట్టుగుట్ట హుండీల లెక్కింపు



మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలోని హుండీలను బుధవారం లెక్కించారు. సుమారు పది నెలల కాలంలో 3,61,458 ఆదాయం సమకూరింది. 9 హుండీలను లెక్కించగా శివాలయంలోని హుండీల నుంచి రూ.2,70,554 ఆదాయం రాగా, రామాలయంలోని హుండీల్లో 90,904 కట్న కానుకలు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి కే.శేషుభారతి వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, పరాశరం విష్ణువర్ధనచార్యులు, పారుపల్లి సత్యనారాయణశర్మ, ధర్మకర్తలు బైరి రాజు, రొడ్డ దయాకర్, వస్కుల ఉమ, దండిగం శ్రీనివాస్, బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరి, శ్రీలక్ష్మి వేంకటేశ్వర సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

పది మంది విద్యార్థులకు ఉపాధి



హసన్‌పర్తి: బెంగుళూర్‌కు చెందిన 'క్యూస్ స్పైడర్ యంత్ర సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్'లో భీమారంలోని ఎస్‌వీఎస్ విద్యాసంస్థలకు చెందిన పదిమంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. రెండు రోజుల పాటు ఈ కంపెనీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించింది. ఈ సందర్భంగా కళాశాల ఫైనల్ ఇయర్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు ఎస్‌వీఎస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులకు నియామక పత్రాలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రఘు, డైరెక్టర్ రాథోడ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ సీహెచ్.సుశాంత్, వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

హన్మకొండ అర్బన్: జిల్లాలోని ప్రభుత్వ ఎస్టీ, బీసీ, ఎస్సీ హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఆరెపల్లి సుజిత ఒక ప్రకటనలో తెలిపారు. హాస్టళ్లలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అయినా హాస్టళ్ల వార్డెన్లు పట్టించుకోవడం లేదని తెలిపారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



ఖిలా వరంగల్: వరంగల్ శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. 182 మంది విద్యార్థులు ఓటింగ్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం టి.శారదాబాయి, విద్యార్థులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయం ముస్తాబు

ఖిలా వరంగల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వరంగల్ శంభునిపేట విశ్వనాథ కాలనీలోని అభయాంజనేయస్వామి దేవాలయం ముస్తాబైంది. ఆలయంలో శివరాత్రి మహోత్సవానికి ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇప్పటికే ఆలయ పరిసరాలను శుభ్రం చేశారు. ఈనెల 8న ఆలయ ప్రాంగణంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ తెలిపారు. కార్యక్రమంలో జావన్ అనిల్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరకే కాంగ్రెస్ టికెట్ ఇవ్వాలి

నయీంనగర్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని సింగపురం ఇందిరకే ఇవ్వాలని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పదేళ్లుగా పార్టీని, కార్యకర్తలను ఇందిరా కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, చొల్లేటి కృష్ణారెడ్డి, ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, మేకల నరేందర్, గాదె రమేష్, ఐలయ్య, శిరీష్ రెడ్డి, రవి గౌడ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



కాశీ విశ్వేశ్వరాలయంలో కల్యాణ తంతు



మెట్టుగుట్టపై స్వయంభూ లింగానికి అభిషేకం



హన్మకొండ కల్చరల్: పత్రికలను ఆవిష్కరిస్తూ..



వరంగల్: గురుధామంలో వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



నయీంనగర్: మాట్లాడుతున్న విమల

కాశిబుగ్గ: వరంగల్ కాశిబుగ్గలోని కాశీ విశ్వేశ్వరాలయంలో అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర శివకల్యాణం బుధవారం సాయంత్రం కనుల పండువలా జరిగింది. ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు బుధవారం ఉదయం కాశీ విశ్వేశ్వరుడికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్రహోమం, ప్రధాన దేవతా శోడషోపచార పూజలను అర్చకులు నిర్వహించారు. సాయంత్రం 6.10గంటలకు ఆలయ ప్రధానార్చకుడు కక్కిరేణి రవీంద్రనాథ్‌శర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుడు, మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, వడిచెర్ల సదానందం, గుండేటి కష్ణమూర్తి, డాక్టర్ గోనె జగదీశ్వర్, ఓరుగంటి కొమురయ్య, మండల శ్రీరాములు, వైకుంఠం, అర్చకులు రజనీకుమార్, మార్త సందీప్, కల్యాణ్ పాల్గొన్నారు.

మెట్టుగుట్టపై ఉత్సవాలు ప్రారంభం

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు బుధవారం ఉదయం ప్రారంభమయ్యాయి. ఉదయం 6గంటలకు స్వామివారికి మేల్కొలుపు, సుప్రభాతం, మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం 9గంటలకు ఉత్సవ ఆరంభం గోపూజ, గణపతి పూజ, శైవశుద్ధి, మహా పుణ్యాహవచనం, పంచగవ్యం, సమ్మేళనం, రుత్విక వరుణం, దీక్షాధారణ, త్రిశూలపూజ, ప్రధాన కలశస్థాపన, నీరాజన మంత్రపుష్పం, ప్రసాదవితరణ కార్యక్రమాలు జరిపించారు. సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణ, అగ్నిప్రతిష్ఠాపన, గణపతి హోమం, బలిహరణ, తీర్థ ప్రసాదగోష్ఠి నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ కార్యనిర్వాహణాధికారి కే.శేషుభారతి, చైర్మన్ పైడిపాల రఘుచందర్, అర్చకులు రాగిచేడు అభిలాష్‌శర్మ, విష్ణువర్ధనచార్యులు, మణిశర్మ, సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు బైరి రాజుగౌడ్, రొడ్డ దయాకర్, వస్కుల ఉమ, జ్ఞానేశ్వరి, దండిగం శ్రీనివాస్, బోగి కేదారి పాల్గొన్నారు.

నేటి నుంచి దత్తక్షేత్రంలో..

హన్మకొండ కల్చరల్: గురువారం నుంచి వరంగల్ ములుగురోడ్డులోని వరద దత్తక్షేత్రంలో జరగనున్న మహాశివరాత్రి పర్వదిన వేడుకల పత్రికను బుధవారం ఆవిష్కరించారు. ఈమేరకు కార్యక్రమంలో గణపతి సచ్చిదానంద దత్తజ్ఞాన బోధ సభ ట్రస్ట్ సభ్యుడు వైవీ వామన్‌రావు పాల్గొని ఉత్సవాల వివరాలను వివరించారు. గురువారం గౌరీశంకరుల కల్యాణ మహోత్సవం, శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం నుంచి రాత్రి వరకు అభిషేకాలు, ఉదయం 6గంటలకు రుద్రహోమం, దత్త కాగడ హారతి, భజనలు, రాత్రి 11గంటలకు లింగోద్భవ కాలపూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ ప్రసాద్, ఏకాంబరం, వెంకటేశ్వర్లు, డాక్టర్ శార్వాణి శ్రీనివాస్, అర్చకులు గోపికృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

8న గురుధామంలో..

వరంగల్: ములుగురోడ్డు సమీపంలోని సప్త గురుధామంలో ఈనెల 8వ తేదీ ఉదయం 8గంటల నుంచి మహా శివరాత్రి సమష్టి రుద్రాభిషేకం, శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు శివానంద గురు కల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్ అన్నారు. గురుధామంలో బుధవారం జరిగిన సమావేశంలో మహాశివరాత్రి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామూహిక అభిషేకంలో సంప్రదాయ దుస్తుల్లో వచ్చిన వారందరికి అనుమతి ఉంటుందని చెప్పారు. తొమ్మిది గంటలకు రుద్రాభిషేకం, శివపార్వతుల పల్లకి సేవ, గురువుల పాదుకాపూజ, శివపార్వతుల కల్యాణం, దశ హారతులు, భజన ఉంటుందని వివరించారు. మరో ట్రస్ట్ బండారు సాయినారాయణ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి సుమారు వేయి మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. సమావేశంలో ట్రస్టీలు ఉమాశంకర్, లయక్ అహ్మద్, వెంకటరమణలు పాల్గొన్నారు.

నేడు శివలింగ దివ్య దర్శనం

నయీంనగర్: మహాశివరాత్రి మహోత్సవం సందర్భంగా బ్రహ్మకుమారీస్ హనుమకొండ శాఖ ఆధ్వర్యంలో పబ్లిక్ గార్డెన్‌లో ఉజ్జయినీ మహాకాళేశ్వర శివలింగ దివ్యదర్శనం, 12 అడుగుల మహా శివలింగ దివ్యదర్శనం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు రాజయోగిని బికె.విమల తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి గురువారం సాయంత్రం ప్రారంభిస్తారని చెప్పారు.

మహిళల పురోగాభివృద్ధే బీజేపీ లక్ష్యం



వరంగల్ చౌరస్తా: మోదీ ప్రసంగాన్ని వీక్షిస్తున్న నాయకులు, మహిళలు



హనుమకొండలో..

వరంగల్ చౌరస్తా: మహిళల పురోగాభివృద్ధే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ సర్కారు పనిచేస్తోందని పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 26వ డివిజన్‌లో ఎల్లమ్మగుడి వద్ద నారీ శక్తివందన్ ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ఎల్‌ఈడీ స్క్రీన్ల ద్వారా వీక్షించారు. ఎరుకుల రాఘునారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి గంట రవికుమార్ తోపాటు వరంగల్ పార్లమెంటరీ నారీ శక్తివందన్ కోఆర్డినేటర్ రిటైర్డ్ డీజీపీ కృష్ణప్రసాద్, వరంగల్ జిల్లా నారీ శక్తివందన్ అభినందన్ కో కన్వీనర్ బండి సుజాత, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మహిళలు అన్నింటా ముందుండాలనే లక్ష్యంతో మోదీ సర్కార్ నారీ శక్తి వందన్‌ను తీసుకొచ్చారని గుర్తుచేశారు. కార్యక్రమంలో నాయకులు కుసుమ సతీష్, రత్నం సతీష్‌షా, కనుకుంట్ల రంజిత్, కాసు శిల్ప, సిద్ధం నరేష్, బాకం హరిశంకర్, గడల కుమార్, పొట్టి శ్రీనివాస్ గుప్తా, బీజేపీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

హనుమకొండలో నారీ శక్తి వందన్..

హన్మకొండ: నారీ శక్తి వందన్ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా మహిళా నాయకులు పాల్గొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలతో కలిసి నారీ శక్తి వందన్ కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా నిర్వహించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని వేద బాంక్వెట్ హాల్‌లో ప్రత్యేకంగా ఎల్‌ఈడీ స్క్రీన్ ఏర్పాటు చేసి మోదీ సందేశాన్ని తిలకించారు. కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి తోపుచెర్ల అర్చన, నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారాయణ, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీరత్న, నాయకులు రవీందర్ రెడ్డి, అరణ్య రెడ్డి, కవిత, శ్రీదేవి, పద్మ, మంజుల, ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలి



శోభను సన్మానిస్తున్న అధ్యాపకులు



హన్మకొండ: మాట్లాడుతున్న ప్రకాష్ గౌడ్

కేయూ క్యాంపస్: మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ప్రొఫెసర్ వి.శోభ అన్నారు. కేయూలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అక్షరాస్యత, ఆర్థిక పరిపుష్టి వల్ల మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ చీకటి శ్రీనివాస్, డాక్టర్ ఎ.శ్రీనివాస్, డాక్టర్ ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి జన శిక్షణ సంస్థాన్ కృషి

హన్మకొండ: మహిళల అభ్యున్నతికి జన శిక్షణ సంస్థాన్ అహర్నిశలు కృషి చేస్తోందని సంస్థ చైర్మన్ ప్రకాష్‌గౌడ్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని అంబేడ్కర్ భవన్‌లో జన శిక్షణ సంస్థాన్ వరంగల్ ఆధ్వర్యంలో మహిళా పారిశ్రామిక ఉత్పత్తి ఎగ్జిబిషన్‌ను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన శిక్షణ సంస్థాన్‌ను 2008లో ప్రారంభించి ఇప్పటి వరకు 30వేల మంది మహిళలకు వివిధ రంగాల్లో శిక్షణ ఇచ్చి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేసినట్లు వివరించారు. హనుమకొండ, వరంగల్ జిల్లాల పరిశ్రమల శాఖ మేనేజర్లు హరిప్రసాద్, నరసింహమూర్తి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి పరిశ్రమల శాఖ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. సమావేశంలో జన శిక్షణ సంస్థాన్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రఘు, డైరెక్టర్ ఖాజా మసీయొద్దీన్, హనుమకొండ జిల్లా యూత్ కోఆర్డినేటర్ అన్వేష్, సంస్థ బోర్డు డైరెక్టర్లు జ్యోతి, శ్రీమతి, అనితారెడ్డి, ఆకులపల్లి మధు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు సెలవు ఇవ్వాలి

వరంగల్ అర్బన్: మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 8న గ్రేటర్ వరంగల్ మహిళా ఉద్యోగులు, కార్మికులకు సెలవు మంజూరు చేయాలని జేఏసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బల్దియా సీఎంహెచ్‌ఓ రాజేష్‌కు బల్దియా ప్రధాన కార్యాలయంలో బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు, కార్మికులు మహిళా దినోత్సవాన్ని పండుగలా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పుల్ల రమేష్, జన్ను ప్రకాశ్, వేల్పుల ధర్మరాజు, భాస్కర్, సత్యం, శేఖర్, పాశం రవియాదవ్, సుధాకర్ పాల్గొన్నారు.

వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న పల్లెపాడు దామోదర్

హన్మకొండ: వినియోగదారుల హక్కులపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉంచాలని దక్షిణాది రాష్ట్రాల వినియోగదారుల సంఘాల సమన్వయ సమితి అధ్యక్షుడు డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని జిల్లా వినియోగదారుల సలహా కేంద్రంలో వినియోగదారుల చైతన్య సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని దక్షిణాది రాష్ట్రాల్లో వినియోగదారుల చైతన్య సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈనెల 10న వరంగల్, 12న కర్ణాటకలో, 13న నిజామాబాద్‌లో, 14న ఆంధ్రప్రదేశ్‌లో వినియోగదారుల చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. 15న కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని మహారాష్ట్రలోని ముంబాయిలో నిర్వహించనున్నట్లు వివరించారు. కేంద్రమంత్రి, సహాయ కార్యదర్శులు, దేశంలోని వినియోగదారుల సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు వినియోగదారులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవడంపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాదులు రొండ్ల భాస్కర్ రెడ్డి, మల్యాల మనోహర్ రావు, హైమావతి, శ్రీదేవి, వినియోగదారుల సలహా సంఘం సభ్యులు కవిరాజ్, సతీష్, జ్యోత్స్న, రవీందర్, మంజుల, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయాలి



కరీమాబాద్: విద్యార్థుల్లోని నైపుణ్యాలను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ కె.చంద్రశేఖర్ ఆర్య సూచించారు. కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ బాల్య దశలో ఉన్న పిల్లలకు కుటుంబ విలువలు, మానవతా విలువల గురించి తల్లిదండ్రులు తెలియజేయాలని అన్నారు. విద్యార్థులు మంచి నడవడికతోపాటు దేశభక్తి, శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మార్గం ప్రభాకర్, ప్రకాశ్, మండల పరశురాములు, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్‌డీఎల్‌సీఈ డైరెక్టర్‌కు సన్మానం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని ఎస్‌డీఎల్‌సీఈ (దూరవిద్యా కేంద్రం) డైరెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ రాంచంద్రంను తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను భాస్కర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దుబ్బ రాము, బాధ్యులు పోలెపాక సుధాకర్, దూరవిద్యా కేంద్రం ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కొట్టె భాస్కర్ బుధవారం సన్మానించారు.

చిందు యక్షగాన కళను కాపాడాలి



బాబురావును సన్మానిస్తున్న ఏసోబు

హన్మకొండ కల్చరల్: తెలుగు విశ్వవిద్యాలయం జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి ప్రొఫెసర్ భూక్య బాబురావును చిందు యక్షగాన సీనియర్ కళాకారుడు, తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిభా పురస్కార గ్రహీత గజవెల్లి ఏసోబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు బొకే అందజేసి సన్మానించారు. వరంగల్ హంటర్ రోడ్డులోని పీఠంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఏసోబు మాట్లాడుతూ కనుమరుగవుతున్న చిందు యక్షగాన రంగాన్ని, కళాకారులను కాపాడాలని, ప్రభుత్వ నుంచి సాయం అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీమంతుల దామోదర్, డాక్టర్ చూరెపల్లి రవికుమార్, డాక్టర్ బాసాని సురేష్, డాక్టర్ గంపా సతీష్, సిబ్బంది పరావస్తు విజయలక్ష్మి, సునంద, ఆంజనేయులు, సులోచన, మధు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే సైబర్ నేరాల నియంత్రణ



సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఇన్‌స్పెక్టర్

ఖిలా వరంగల్: ప్రజల అప్రమత్తతతోనే సైబర్ నేరాలను నియంత్రించడం సాధ్యమవుతుందని, ఈక్రమంలో సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మిల్స్‌కాలనీ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య సూచించారు. వరంగల్ శంభునిపేట జంక్షన్‌లో మిల్స్‌కాలనీ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరస్తులు ఎప్పటికప్పుడు తమ పంథాను మార్చుకుంటూ మోసాలకు పాల్పడుతున్నారని అన్నారు. వారి వలలో పడి ప్రజలు మోసపోవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని అన్నారు. సైబర్ నేరానికి గురైనట్లు గ్రహిస్తే వెంటనే 1930 నంబర్‌కు కాల్‌చేసి సమాచారం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ అన్నారు.

కాంగ్రెస్‌లో పలువురు నాయకుల చేరిక



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నేతలు

హసన్‌పర్తి: బీఆర్‌ఎస్ వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేశారు. మల్లారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ కేతపాక శాంత - భగత్ దంపతులు, అన్నాసాగరం మాజీ సర్పంచ్ అమితా - జీవన్‌రెడ్డి దంపతులు, జయగిరి మాజీ సర్పంచ్ రాణి - రాజు, కొత్తపల్లి మాజీ సర్పంచ్ శ్రీలత రామరాజు దంపతులతో పలువురు సీనియర్ నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ఆహ్వానించారు. సుబేదారిలోని వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న మూడు నెలల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఖాళీ కానుందని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగళ్లపల్లి తిరుపతి పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

నాగారం పెద్ద చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. సుమారు రూ.20కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగారం చెరువు అభివృద్ధితో సాగు విస్తీర్ణం పెరుగనుందని తెలిపారు. కార్యక్రమంలో ఈఈ సీతారాం, డీఈఈ రాజు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి, మాజీ సర్పంచ్‌లు మధన్, మొగిలి పాల్గొన్నారు.

సంక్షిప్తంగా

టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగంలో ఐదుగురికి చోటు

వరంగల్: టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కమిటీలో వరంగల్ పార్లమెంటు పరిధిలోని ఐదుగురికి పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అవకాశం కల్పించినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జ్ అర్షనపల్లి విద్యాసాగర్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కలమాల మహేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనిశెట్టి సతీష్, కార్యదర్శులుగా తౌటం సంపత్, బైరి శేషాద్రి, ఎం.సుధాకర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

టీయూడబ్ల్యూజే (హెచ్ -143) అడ్‌హక్ అధ్యక్షుడిగా కక్కెర్ల అనిల్‌కుమార్

ఖిలా వరంగల్: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే హెచ్ -143) వరంగల్ జిల్లా యూనిట్ అడ్‌హక్ కమిటీ అధ్యక్షుడిగా కక్కెర్ల అనిల్‌కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర కమిటీ ప్రతినిధి అల్లం నారాయణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

బీజేపీ 64వ డివిజన్ అధ్యక్షుడిగా దువ్వ నవీన్

మడికొండ: బీజేపీ 64వ డివిజన్ అధ్యక్షుడిగా మడికొండ గ్రామానికి చెందిన దువ్వ నవీన్‌ను నియమించినట్లు పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కాజీపేట సీఐకి సన్మానం

కాజీపేట రూరల్: కాజీపేట ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డిని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్ అసోసియేషన్ కాజీపేట రైల్వే ఎలక్ట్రిక్ లోకోషెడ్, డీజిల్ లోకోషెడ్, ఇంజనీరింగ్ బ్రాంచీలకు చెందిన నాయకులు బుధవారం కలిసి సన్మానించారు. సెక్రటరీ కుర్సపల్లి రవీందర్ ఆధ్వర్యంలో జిట్ట రాజలింగం, జెగ్గారావు, కిషన్, సంజీవ పాల్గొన్నారు.

ఉచిత డయాబెటిక్ శిబిరం

కాశిబుగ్గ: వరంగల్ సంరక్ష సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో వరంగల్ బస్టాండ్‌లో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. సంరక్ష వైద్యులు అజిత్ మహమ్మద్, పోలా నటరాజ్, మోహన్‌రావు, రవీందర్ పరీక్షించి సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక జీవన విధానం, మారిన ఆహారపు అలవాట్లు, తగినంతగా శారీరక శ్రమ లేకపోవడంతో చాలామంది షుగర్ వ్యాధి బారిన పడుతున్నారని తెలిపారు. వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శిబిరంలో వైద్య సిబ్బంది సురేష్‌కుమార్, రవికిరణ, సృజన్, రాజ్‌కుమార్, సారిక, రమాదేవి, రజిత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వేం నరేందర్‌రెడ్డిని కలిసిన కేయూ విద్యార్థి నాయకులు

కేయూ క్యాంపస్: సీఎం రేవంత్‌రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లో కేయూ విద్యార్థి సంఘాల నాయకులు అంబాల కిరణ్, అంకెళ్ల శంకర్, పాషా, బొట్ల మనోహర్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

ఐజీ రంగనాథ్‌కు శుభాకాంక్షలు

వరంగల్ క్రైం: ఇటీవల పదోన్నతి పొందిన ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఏవీ.రంగనాథ్‌ను హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో సామాజిక వేత్త ఈవీ.శ్రీనివాస్‌రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

సీపీని కలిసిన ఏసీపీ

వరంగల్ క్రైం: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను మామునూర్ డివిజన్ ఏసీపీ బి.తిరుపతి బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీపీకి పుష్పగుచ్ఛం అందజేశారు.

కనకదుర్గ ఆలయంలో విదేశీయుల పూజలు



పూజలు చేస్తున్న ఆస్ట్రేలియా దేశస్తులు

కాశిబుగ్గ: వరంగల్ దయానందకాలనీ సమీపంలోని కనకదుర్గామాత దేవాలయంలో విదేశీయులు బుధవారం పూజలు చేశారు. నగరానికి చెందిన ఆకుల భరత్‌కుమార్ ఆస్ట్రేలియాలో పెట్రోలియం ప్రొడక్ట్ మేనేజర్‌గా పని చేస్తున్నారు. ఆస్ట్రేలియాకు చెందిన మామ్స్, బాబ్‌జికేవైట్‌లు ఇటీవల అతడితో కలిసి ఇండియాకు వచ్చారు. ఈ సందర్భంగా విదేశీయులకు ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్ స్వాగతం పలికి ఆలయ విశేషాలను వివరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సర్వేరియా సురేష్‌కుమార్, గుల్లపల్లి రామకృష్ణ, కృష్ణప్రియ, ఆలయ అర్చకులు శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

కాంట్రాక్టు ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలి

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని యూనివర్సిటీల కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు జేఏసీ బాధ్యులు తెలిపారు. ఈమేరకు సదస్సు పోస్టర్లను హనుమకొండలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ బాధ్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం యూనివర్సిటీలను బలోపేతం చేయడంతోపాటు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో ఆశీర్వాదం, రవీందర్, సాదు రాజేష్, మామిడి లింగయ్య, నిరంజన్, లక్ష్మారెడ్డి, అరూరి సూర్యం, జాల సత్య, చందులాల్, శ్రీనివాస్, శ్రీధర్‌రావు, శ్రీలత, రాజు, రమాదేవి, సరిత తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ అర్బన్:
9951602875 9553955722
9010299096
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎల్. రాజేష్ వర్మ (SR) : 9885438059 (హన్మకొండ)
కె. సుధాకర్ (ACO) : 9177258410 (హన్మకొండ)
పి.చంద్రశేఖర్ (ACO) : 8074606274 (వరంగల్)
జి. రవియాదవ్ (ACO) : 9032782191 (కాజీపేట)